# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 29, ఏప్రిల్ 2023 8 పేజీలు


## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

శుక్రవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయం ద్వారా జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రం ఈనెల 30వ 12 పరీక్షా కేంద్రాలలో 4820 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ తుది రాత పరీక్షలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రం పరిసరాలలో మరి ఇతర వ్యక్తులను అనుమతించడం జరగదని తెలిపారు.

2 లో..

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం.. వినతి



2 లో..

వినతి పత్రం అంజేస్తున్న జర్నలిస్ట్ నాయకులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అపరిష్కృతంగా ఉన్నసమస్యలను పరిష్కరించాలని టిబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బాల్కసుమాన్, ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్‌లకు జిల్లా కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం క్యాతన్‌పల్లిలోని బాల్క సుమన్ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

## అన్నదాతల ఆశలపై నీళ్లు, అపార..... పంట నష్టం



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మారిన వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన మామిడి, వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా పంట నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొస్తుందని సంబుర పడుతున్న తరుణంలో వడగండ్ల వానలు, ఈదురు గాలులు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. గాలులకు మామిడి కాయలు నేలరాలి పోయాయి. కాయ కోసి విక్రయిస్తే కిలోకు రూ.40 వస్తాయనుకుంటే రాలిన కాయ కిలోకు రూ.3నుంచి రూ.4లు కూడా వచ్చేలా లేదు.

- పంట ఉత్పత్తులు చేతికొచ్చే సమయంలో వడగండ్ల బీభత్సం
- కల్లాల్లోనే మొలకెత్తుతున్న వరి ధాన్యం
- రాలిన మామిడి, నేలకొరిగిన వరి, మక్క, జొన్న పంటలు
- మంచిర్యాల జిల్లాలో పంట నష్టపోయిన 1625 మంది రైతులు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,479 ఎకరాల్లో పంట నష్టం

## ప్రజలలో చైతన్యం తీసుకురావాలి

2 లో..



ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా 91 ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్లను ప్రారంభించే కార్యక్రమంలోభాగంగా జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్‌ను ప్రారంభించారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు కీలకమైనవి



వరంగల్ రేంజ్ డిఐజి డి.శ్రీనివాస్

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ సేవలు కీలకమైనవని జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి డి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని జైలును సందర్శించారు. ఈ సందర్భంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన జైలు ఆఫీసర్స్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించారు.

2 లో..

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్ పాయి

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ డీఆర్‌సిలో నిర్వహిస్తున్న పాలిసెట్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి శుక్రవారం సందర్శించారు.



8వ పేజీలో...

# అన్నదాతల ఆశలపై నీళ్లు, అపార పంట నష్టం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జిల్లాలో 1625 మంది రైతులకు సంబంధించిన వివిధ రకాల పంటలు వడగండ్ల వాన, గాలులకు నష్టపోగా 2379 ఎకరాల్లో పంటలు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇందులో 1459 మంది వరి పంట రైతులు, 11 మంది మొక్కజొన్న, 155 మంది మామిడి రైతులు ఉన్నారు. అదేవిధంగా 2063 ఎకరాల్లో వరి పంట, 17 ఎకరాల్లో మొక్కజోన్న, 309 ఎకరాల్లో మామిడి పంట నష్టానికి గురైంది.

**-అన్నదాతలకు కొలుకోలేని దెబ్బ...**

మంచిర్యాల జిల్లాలో మామిడి తోటలు అధికంగా ఉన్న నెన్నెల, జైపూర్, భీమారం, మందమర్రి, బెల్లంపల్లి, తాండూర్, హాజీపూర్ తదితర మండలాల్లోని 155 మంది మామిడి రైతులు, జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, తదితర మండలాల్లో 1459 మంది వరిపంట రైతులు, 11మంది మొక్కజొన్న రైతులు చేతికందిన పంటను కోల్పోయారు. అయితే



ఈదురు గాలులకు ప్రతి ఎకరాకు మూడు నుంచి నాలుగు టన్నుల మామిడి కాయలు రాలిపోయాయని, వరుసగా మూడుసార్లు ప్రకృతి బీభత్సంతో నష్టపోయినట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రతి ఎకరాకు సుమారు 25 నుంచి 30 శాతం కాయ రాలిపోగా ఎకరాకు సగటున రూ. 20వేల నుంచి రూ. 30వేల వరకు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**-భారీగా పంట నష్టం..**

అకాల వర్షాలు మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లోని వివిధ పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా జన్నారం, దండేపల్లి, మందమర్రి, బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, కన్నేపల్లి మండలాల్లో పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. ఈదురు గాలుల తీవ్రత పెరిగిన నేపథ్యంలో పంట నష్టం కూడా భారీగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ళు, ఇండ్ల స్థలాల కోసం మంత్రికి, ప్రభుత్వ విప్‌కు వినతి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొట్ల మల్లేష్, గోపతి సత్తయ్యలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టులు స్వరాష్ట్రంలో ఇండ్లు, ఇళ్ళ స్థలాలు లేక అద్దె ఇంట్లో ఉంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నుండి ఇల్లు, ఇళ్ళ స్థలాలు పొందేందుకు ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. చాలా మంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇల్లు లేక అద్దె ఇళ్ళలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో గత 15 సంవత్సరాలుగా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయలేదని తెలిపారు. అదేవిధంగా రైల్వే పాస్ పునరుద్ధరణకై చర్యలు తీసుకోవాలని కోరారు. బస్ పాస్, రైల్వే పాస్ రాయితీపై వంద శాతం రాయితీ కల్పించేలా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులు ఆర్టిసి బస్ పాస్ రాయితీని జర్నలిస్టు కుటుంబాలకు వర్తింప చేయాలని తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులకు టోల్ గెట్ ఫీజు నుండి మిన హాయింపు ఇవ్వాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట భద్రత కల్పించడంతో పాటు, జర్నలిస్టులందరికి "జర్నలిస్టు బంధు" పతకం ప్రవేశ పెట్టాలని, ధీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు.



**-జర్నలిస్టులకు అండగా ఉంటాం..**

జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలన్ని తప్పకుండా పరిష్కారిస్తామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌లు హామీ ఇచ్చారు. ముందుగా జర్నలిస్టులు సమస్యలను ఓపికతో విన్న ప్రభుత్వ విప్ బాల్కసుమన్ వేరే ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చరవాణి ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చీఫ్ కమీషనర్ ఆఫ్‌ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి నవీన్ విఠల్‌కు, సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులకు ఫోన్ చేసి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టిలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు కామెర వెంకట స్వామి, మధులు పాల్గొన్నారు.

# ఉపయోగకర కార్యక్రమాల ప్రసారం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావాలి

### ... ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తూ



ప్రజలలో చైతన్యం తీసుకురావాలి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా 91 ఆకాశవాణి ఎఫ్‌ఎం ట్రాన్స్ మీటర్లను ప్రారంభించే కార్యక్రమంలోభాగంగా జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఆకాశవాణి ఎఫ్‌ఎం ట్రాన్స్ మీటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శుక్రవారం ప్రారంభించిన 91 ట్రాన్స్ మీటర్లలో తెలంగాణలో నాలుగు ప్రారంభించడం జరిగిందని ఇందులో ఒకటి సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో ఆకాశవాణి గురించి అభి నంద నీమని అన్నారు. స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్ర మాలను రూపొందించి ప్రసారం చేయాలని, మారుమూల పల్లెలకు అందించడం జరుగు తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, నూతనంగా ఏర్పడిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రసార భారతి కూడా ఆధునికతను అందిపుచ్చుకొని నాణ్యమైన ప్రసా రాలను అందించడం సంతో షంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ సంచాలకులు నౌసల్ నాయక్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ అంజయ్య, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త రాజేశ్వర్‌నాయక్, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ కొత్తపల్లి శ్రీనివాస్, పాల్వాయి హరీష్‌బాబు, దూరదర్శన్ ఆకాశవాణి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** శుక్రవారం స్థానిక జిల్లా ఎస్పీ ముఖ్య కార్యాలయం ద్వారా జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రం ఈనెల 30వ 12 పరీక్షా కేంద్రాలలో 4820 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ తుది రాత పరీక్షలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రం పరిసరాలలో మరి ఇతర వ్యక్తులను అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి సందేహాలు లేకుండా నిశ్చింతగా పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈసందర్భంగా అభ్యర్థులు పాటించాల్సిన కొన్ని నియమనిబంధనలు తెలియజేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు కీలకమైనవి

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ సేవలు కీలకమైనవని జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి డి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జైలును సందర్శించారు. ఈ సందర్భంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన జైలు ఆఫీసర్స్ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదని, ప్రజల మానప్రాణాలను కాపాడడం కోసం పోలీసు



వ్యవస్థ అహర్నిశలు శ్రమిస్తుందని అన్నారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు మంచి గౌరవం పెంపొందించే విధంగా ఉండాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తీర్చగలిగినప్పుడే ఆ గౌరవం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైళ్ళ అధికారి పి. అశోక్ కుమార్, జైలు సూపరింటెండెంట్ జె. ప్రేమ్‌కుమార్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

బుగ్గారం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మీద వరుణుడి ప్రతాపం దానితో పాటు అధికారుల నిర్లక్ష్యం వల్ల వడ్ల కొనుగోలు సెంటర్‌ను 20 రోజుల క్రితమే ప్రారంభించిన ఇప్పటి వరకు ఎలాంటి కటింగ్ షరతులు లేకుండా ఉన్న వడ్లను కొనుగోలు చేయాలని అదే విధంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో సరైన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి దానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగునూరి నర్సా గౌడ్, కొడిమ్యాల రాజన్న, బీర్‌పూర్ తిరుపతి, రేంటం శ్రీధర్, సిగిరి అంజిత్‌కుమార్, నగునూరి చిన్న నర్సా గౌడ్, మసర్తి నర్సయ్య, జాబు లచ్చన్న, దసర్తి పొసన్న, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ వచ్చాకే ఉద్యోగుల్లో ఆందోళనలు మొదలైనయ్

**- గ్రామపంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బీజేపీ నాయకులు ఏలేటి మద్దతు**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ వచ్చాకే ఉద్యోగుల్లో ఆందోళనలు మొదలయ్యాయని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు మహేశ్వర్‌రెడ్డి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన పంచాయతీ కార్యదర్శుల శ్రమను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దోపిడి చేస్తుందని మండిపడ్డారు. జూనియర్ పంచాయతీ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు న్యాయంగా దక్కాల్సిన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, వారికి వెంటనే పే స్కేల్ విడుదల చేయాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ 4 సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరీ విడి తమకు దక్కాల్సిన న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనియెడల బీజేపీ తరపున తమ పూర్తి మద్దతు ఉంటుందని, అందుకోసం పోరాటం చేయడానికైనా సిద్దమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, సాదం అరవింద్, ముత్యంరెడ్డి, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, గౌరవ ఉపాధ్యక్షులు రాజు వర్మ, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వృద్దురాలిని కాపాడి ఉదారత చాటుకున్న బాసర జర్నలిస్ట్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని బాసర పుణ్యక్షేత్రం బాసర రైల్వేస్టేషన్ వద్ద బిక్షాటన చేసుకునే ఓ వృద్దురాలు శుక్రవారం రోజు స్పృహతప్పి పడిపోయింది. ఇది గమనించిన స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 అంబులెన్స్‌కు జ్వరం వచ్చిందని పలువురు సమాధానం ఇవ్వడంతో స్థానికంగానే ఉన్న బాసర మన తెలంగాణ జర్నలిస్ట్ రవి వృద్దురాలిని తన భుజంపై మోసుకుని వెళ్లి ఆటోలో బాసర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం 108కు సమాచారం



అందించి భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వృద్దురాలు భైంసా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వృద్దురాలు మహారాష్ట్ర నాందేడ్ జిల్లాకు చెందినదిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మన తెలంగాణ జర్నలిస్ట్ చేసిన సేవలను పలువురు అభినందించారు

# రైతులకు విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయండి

**- డీడీలు కట్టి సంవత్సరాలు గడుస్తున్న పట్టింపు**

**- ట్రాన్స్‌కో డీఈకు రైతుల వినతిపత్రం అందజేత**

ముధోల్, ప్రభాతవార్త :

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు నీరు అందించడానికి రైతులకు విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్‌లు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని ఎంపిటిసి సభ్యుడు దేవోజి భూమేష్, రైతులు అన్నారు. శుక్రవారం భైంసా పట్టణంలోని విద్యుత్‌శాఖ డీఈ శ్రీనివాస్ రెడ్డికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ బోర్లకు డీడీలు కట్టి రైతులు సంవత్సరాలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్లు రాక ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు సంబంధిత అధికారులకు విన్న వించినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్ కనెక్షన్‌లు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సప్పందించి డీడీలు కట్టి రైతులకు విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకురాలు రమాదేవి


నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఐకేపీ వీవోఏలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం రోజు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఐకేపీ వీవోలు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ప్రతీరోజు ఒక్కోవిధంగా నిరసన తెలిపినా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తమ సమస్యల పరిష్కారంలో వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారని, ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలన్నారు. వారిసమస్యలు పరిష్కరించే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదభీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యభీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలన్నారు. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ అధ్యక్షులు యనుపోతుల మల్లేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు కారిగిరి భూషణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల నాగనాథ్, రావుల పోశెట్టి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ముల్లవర్ అనీల్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు మారుతి, ఓబిసి మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేటి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరారు. ఈ సదర్భంగా సోన్ మండలం కడ్తాల్, శాకెర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బీజేపీలోకి చేరిన సందర్భంగా వారికి మహేశ్వర్‌రెడ్డి బీజేపీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో కడ్తాల్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు శరత్, బీఆర్ఎస్ కార్యకర్తలు పలువురు మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలోకి చేరారు. అలాగే సాకెర గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు నవీన్ బీజేపీలోకి చేరారు. వారికి మహేశ్వర్‌రెడ్డి కాషాయ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు.



# నిర్మల్ వార్త



## పుట్టిన రోజున మొక్కను నాటిన అల్లోల దివ్యారెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, తన పుట్టిన రోజును పురస్కరించుకుని క్లిమామ్ గోషాల నిర్వాహకురాలు, ఐకెఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ కో కన్వీనర్ అల్లోల దివ్యారెడ్డి తన ఇంటి ఆవరణలో శుక్రవారం రోజు మొక్కను నాటి నీరుపోశారు. అలాగే రాజ్యసభ సభ్యులు, ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యారెడ్డి తమ ఇంటి ఆవరనలో మొక్కలు నాటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ప్రతీ ఒక్కరూ కూడా తమ వంతుగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మైనార్టీ రిజర్వేషన్ ఉండాలంటేకాంగ్రెస్ రావాల్సిందే

**- వినోద్ నాయక్**

పెంబి, ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే మైనార్టీలకి 4 శాతం రిజర్వేషన్ తీసేస్తా అనడం అమిత్‌షా అహంకారానికి నిదర్శనమని ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ 2005లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకి 4 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల ఎంతో మంది విద్య, ఉద్యోగ అవకాశాలు పొందారని, ఇవాళ బీజేపీ వచ్చి రిజర్వేషన్ తీసేసి మైనార్టీలకి అన్యాయం చేయాలని చూస్తుందని విమర్శించారు. మైనార్టీలకి 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని మామీనిచ్చిన కేసీఆర్ కనీసం అమిత్‌షా వ్యాఖ్యలు ఖండించకపోవడం బీజేపీ, తెరాసా రెండు ఒకటే అన్నదానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, జవహర్‌బాల్, మంచ్ జిల్లా అధ్యక్షులు తులాల శంకర్, సీనియర్ నాయకఉలు వసంత్, గంగాధర్ నాయక్, గొల్ల రాజన్న, సాయి, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న కౌన్సిలర్ చందూలాల్

ముధోల్, ప్రభాతవార్త :



గ్రామీణ నేపథ్యం ఉన్న భైంసా పట్టణంలోని శివారు కాలనీలో గత పది సంవత్సరాలుగా కౌన్సిలర్‌గా సేవలందిస్తున్న చందూలాల్ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చిత్తశుద్ధితో కాలనీ అభివృద్దికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సమస్యలే పరమావధిగా అన్ని వర్గాల ప్రజలను అభివృద్ది పర్చేందుకు తనవంతుగా సాయశక్తుల కృషి చేస్తున్నారు. కాలనీలు ఏర్పడి ఎన్నో సంవత్సరాలవుతున్నప్పటికీ అభివృద్ధికి నోచుకోని సందర్భంలో గతంలో కౌన్సిలర్‌గా తన భార్య రాణి చందూలాల్ సైతం కాలనీ అభివృద్ధిపై శ్రద్ద చూపారు. ప్రస్తుతం చందూలాల్ మౌళిక సదుపాయాలు, మురికి కాలువలు, సీసీ రోడ్లపై ప్రత్యేక శ్రద్ద అభివృద్ధిని వేగవంతం చేయడంతో కాలనీ ప్రజలు అభినందిస్తున్నారు.

# మందమర్రి పట్టణంలో ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం




**మందమర్రి, ప్రభాతవార్త**

శుక్రవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్లో బీఆర్ఎస్ మహా సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరైనారు చెన్నూర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ చెన్నూర్ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ రాబోయే రోజులలో ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి పనుల గూర్చి ప్రజలకు వివరించడం జరిగింది. బీఆర్ఎస్ పాలనలోనే చెన్నూర్ నియోజకర్గం అభివృద్ధి చెందిందని ముఖ్యంగా సింగరేణి గురించి ప్రస్తావిస్తూ సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కానియ్యమని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థ పైన నష్టాల్లో ఉన్నట్టు అసత్య ప్రచారాలు చేస్తూ సింగరేణి ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని దీనిని కార్మికులు అందరు గ్రహించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుందని దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, ఇలా అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టిన ప్రజల అభివృద్ధికి దోహదపడేది ఒక బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి దండే విఠల్, టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, నల్లాల భాగ్యలక్ష్మీ, గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, కింగర్ల మల్లయ్య, మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ జె.రవీందర్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ ఇతర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయాలు కాగిత రహితం

**నస్పూర్, ప్రభాతవార్త**



కోల్ మైన్స్ ప్రావిడెంట్ పండ్ ఆర్గనైజేషన్ మే 1 నుంచి కాగిత రహితం కాబోతుందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసయేషన్ ఉపాధ్యక్షులు, ఆళవందార్ వేణు మాధవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పనిని నిక్సి కంపెనికి అప్పగించబడిందని అన్నారు. చాలా కాలంగా కార్మికులు సియంపీఎఫ్ ఆఫీస్‌ను ఆధునీకరించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. కానీ ఆచరణలో సాధ్యం కాలేదని, ఇక నుంచి ప్రతి ఫైల్ కంప్యూటర్ సిస్టం ద్వారానే కదులుతుందని, ఏ కార్మికుడు తమ సమస్యల కొరకు ఏ అధికారి వద్దకు కానీ, ఉద్యోగి వద్దకు పరుగెత్తనసరం లేదని, ప్రతిదీ ఆన్‌లైన్‌లో ఆమోదం ఇవ్వబడుతుందని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న బొగ్గు గని కార్మకులు, అధికారులకు పదవీ విరమణ ప్రయోజనాలు పదవి విరమణ రోజునే పొందవచ్చని, తమ పెన్షన్ ఆన్‌లైన్‌లో చూసుకో వచ్చని, ప్రస్తుతం అన్ని పనులు మాన్యువల్‌గా జరుగుతున్నాయని, ఇక నుంచి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయాలకు అనుసాధించ బడుతాయని, దీని వలన పెన్షనర్ల సౌకర్యాలు కల్పించేందుకు పాదర్శకంగా పనులు జరగడం వలన బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ స్థితి ఇంటి నుంచే తీసుకోవచ్చని అన్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కమిషనర్, విజయ్ కుమార్ మిశ్రా, ధన్ బాద్ వారు చేసిన ప్రకటనను సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ తరపున స్వాగతిస్తున్నామని అన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో కుంభాల రాజేష్‌కు సన్మానం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్‌కు అంబేడ్కర్ జయంతి రోజున రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ దళిత రత్న అవార్డు వచ్చిన శుభ సందర్భంగా చెన్నూరు మండల మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో కుంభాల రాజేష్‌ను పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల సంఘానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని మాల సంఘానికి కుంభాల రాజేష్ చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భైరం ప్రభాకర్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎరుకల నర్సింగ్, చెన్నూర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ పీఎస్ఆర్ వివాహా వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**మందమర్రి టౌన్, ప్రభాతవార్త**





కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వివాహా వార్షికోత్సవ సందర్భంగా స్థానిక పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వారి పేరుపైన అర్చన చేసి కేక్ కట్ చేయడం జరిగింది. వారు చేసినటువంటి సేవలను గురించి చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో చేసినటువంటి సేవలు గుర్తు చేస్తూ వారు నియోజకవర్గంలో స్వల్ప ఓట్లతో ఓడిపోయినప్పటికి జిల్లాలో అనేక సేవలు కరోన సమయంలో ప్రత్యేకంగా రేమిడిసివర్ ఇంజక్షన్లు దాదాపుగా 2నేలల పాటు ప్రభుత్వం, ప్రైవేట్ హాస్పిటల్స్ భోజన సౌకర్యం కల్పించడం అదేవిధంగా చెన్నూర్ నియోజకవర్గంలో వరదల వల్ల చాలా మంది రైతులు , సామాన్య ప్రజలు పంట నష్టపోయిన రైతులకుగాని ఆర్థికంగా గృహాలు పోయిన వారికి నిత్యావసర వస్తువులు, బియ్యం సమయం చేయడం అదేవిధంగా యువకుల గురించి ప్రతి నియోజకవర్గంలో క్రీడాపోటీలు పెట్టి యువకులను చేడు మార్గంలో పడకుండా స్పూర్తినిచ్చే పద్దతిలో వారు చేస్తున్న సేవలకు వారు నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని నియోజకవర్గంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాందె రాంచెందర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటి అధ్యక్షులు పల్లె రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, జిల్లా దెలిగేట్ ఎం.డి జమీల్, ఎస్సిసెల్ మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**రామగిరి - ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రతిష్టాత్మంగా చేపట్టిన కంటివెలుగు కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనిర్ ఏడి రామగిరి మండల స్పెషలాఫీసర్ రావూరి సాయినాథ్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

# మంచిర్యాల వార్త



## త్యారాజు సేవలు వెలకట్టలేనివి

**నస్పూర్, ప్రభాతవార్త**




ఈ నెల 30న పదవీ వరమణ పొందుతున్న ఏరాయా ఎస్వోటు జియం త్యాగరాజు సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ ఎంవీటిసి ఎస్ఓఎం కె.రామారావు అన్నారు. శుక్రవారం వృత్తి శిక్షణ కేంద్రం అధికారులు త్యాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంవీటిసి ఎస్ఓఎం కె.రామారావు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం త్యారాజు జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి శిక్షణ కేంద్రం అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ జె.రాజేంద్రప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ తలమడుగు పాఠశాలకు నూతన హెచ్ఎం వై.వినోద్‌రెడ్డి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**




మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న శ్యాంసుందర్ అనారోగ్య కారణాల వలన బాధ్యతలను వేడుకోగా తలమడుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వై వినోద్‌రెడ్డిని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత ఉత్వర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయులు కావడంతో పలువురు వినోద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా పీఆర్టీయూ కార్యాలయంలో అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్ జిల్లా కార్యదర్శి కోడాల రవీందర్‌రెడ్డి, తలమడుగు పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేందర్ యాదవ్, నవీన్ యాదవ్, పీఆర్టీయూ సభ్యులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాపై నమ్మకం నుంచి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులను ఉన్నత భవిష్యత్ వైపు తీసుకెళ్లడానికి నా సహా శక్తులకు కృషి చేస్తానని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాజీ ప్రధాని ఉపాధ్యాయులు శ్యాంసుందర్, మురళీధర్ , రాజేందర్, రాకేష్, నాగేందర్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 63 బాధితుల మండల కమిటీ ఎన్నిక

**హాజీపూర్, ప్రభాతవార్త**



ఎన్‌హెచ్ 63 బాధితుల సంఘం మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు నిగా గుడిపేట్‌కు చెందిన కందుల రమేష్ చెరకు శ్రీనివాస్, కోశాధికారిగా భూమయ్య, ఉపాధ్య క్షులుగా అంకం శ్రీనివాస్, రమేష్ 11మందితో కూడిన పూర్తి స్థాయి కమిటీని ఎన్ను కున్నారు. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ రహ దారి విస్తరణ మండలంలో ఇండ్లు, భూములు కోల్పోతున్న బాదితుల పక్షాన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. న్యాయమైన పరిహారం అందేవరకు నిరాహార దీక్షలకు సిద్దమని పేర్కొన్నారు.

# ఐకేపీ వీఓఏల సమ్మెకు విశ్రాంత ఉద్యోగుల సంఘం మద్దతు

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండల శ్రీ చైతన్య మండల సమైఖ్య కార్యాలయం ఎదుట చేపట్టిన ఐకేపి వీఓఏల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మె శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు ఎం.జయదేవ అబ్రహం మాట్లాడుతూ వీఓఏలకు రూ. 26 వేల వేతనం ప్రభుత్వం చెల్లించాలని, వారికి ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలని, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు వారి పోరాటం కొనసాగాలని, వారి న్యాయమైన కోరికలు వారు చేసే ఉద్యమ కార్యక్రమానికి పూర్తి మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు ఏఎస్ఆర్ మూర్తి, బి.నర్సయ్య, షేక్ మహబూబ్, ఎం.సుభాన్, జి. శ్యాంసుందర్, ఎస్.ప్రకాష్, శివరాం,నారాయణ, శివలింగం, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ మన్వర్**

**-చీలెపల్లిలో భీమా పథకాలపై ప్రత్యేక క్యాంపు**

**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలను ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోసిని చింతగూడ బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్ మన్వర్ అన్నారు. మంగళవారం సిర్పూర్ (టి) మండలంలోని చీలెపల్లి గ్రామంలో మేనేజర్ ఆధ్వర్యంలో భీమా పథకాలపై ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక క్యాంపులో సుమారు 30 మందికి పైగా అర్హులైన ఖాతాదారులు భీమా చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకానికి 18 నుంచి 50 ఏళ్లలోపు వారు అర్హులని, బ్యాంక్ అకౌంట్ కలిగిన వారందరూ సంవత్సర భీమా ప్రీమియం రూ. 436 చెల్లించాలన్నారు. ఈ భీమా సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణించిన వర్తిస్తుందని, అలాగే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకానికి 18 నుండి 70 ఏళ్ల వయస్సు వారందరూ అర్హులని, సంవత్సర భీమా ప్రీమియం రూ. 20 ఉంటుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 2 లక్షలు, పాక్షిక వైకల్యం కలిగితే రూ. లక్ష భీమా వర్తిస్తుందని వివరించారు. అర్హులైన ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో చిలెపల్లి సర్పంచ్ బ్రహ్మయ్య ,సీఏ అరుణ, కారోబార్ విలాస్, గ్రామస్థులు, రాజు,నాగేష్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చొరవ చూపాలి

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**

జూనియర్ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చొరవ చూపాలని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ జీవో విడుదల చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా ఆ సంఘం అధ్యక్షుడు కె.కృష్ణ పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో కుమ్రం భీం జిల్లా నుండి 241 మంది జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు


**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీ సోయం బాపురావు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని బీజేపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల మధ్యన నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎంపీ కేక్‌కట్ చేశారు. అనంతరం కేక్ ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా నాయకులు మురళీ, ఆత్మారాం నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరుకున్న వీఓఏల నిరవధిక సమ్మె

**వాంకిడి ,ప్రభాతవార్త :**



వాంకిడి మండలంలోని వివోఏల సమ్మె 12వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం సద్వినించని తీరును వారు తప్పుపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి ప్రమొషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో డి.సంతోష్, బి.ఆనంద్‌రావు, యు.రవిదాస్.వి.స్వామి, డి.బికు బాయ్, యు.రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో లక్కీడీప్ ద్వారా అడ్మిషన్లు

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**





కాగజ్‌నగర్ మండలం చింతగూడ బలగల శివారులో గల మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల బాయ్స్-1,2లో 2023-24 సంవత్సరానికిగాను ఆసిఫాబాద్ జిల్లాలోని మైనార్టీ గురుకులంలో 5వ తరగతి నాన్‌మైనార్టీ వారి కోసం అడ్మిషన్లకై మైనార్టీ కార్యదర్శి ఆదేశాలతో శుక్రవారం లక్కీడీప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఎ జబ్బార్ తెలిపారు. అనంతరం మైనార్టీ పాఠశాలలో బీసి-10,ఓసి-2,ఎస్సీ-5,ఎస్టి-3లకు లక్కీ డీప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు మే 10వ తేదీన సంబంధిత సర్టిఫికెట్లతో పాఠశాలకు హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యూ మహ్మద్ రబ్బాని, ఆర్ఎల్‌సి శ్రీధర్, విజిలెన్స్ అధికారి, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాళ్లు ఎం.ఎ జబ్బార్, సుజాత్ అలీ,పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

**కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సోయం బాబురావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## బైక్ స్తంభాన్ని ఢీ కొని యువకుడి మృతి

**బెజ్జూర్ ,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండలంలోని కోర్తెగూడ గ్రామం వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కుకుడ గ్రామానికి ఎందిన పెద్దల నితీష్ (16) అనే యువకుడు సంఘటన స్థలంలో అక్కడికక్కడే మృతిచెందాడు. కుకుడ గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై నితీష్, యశ్వంత్ అనే ఇద్దరు యువకులు కోర్తెగూడకు వెళ్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొనడంతో వాహనాన్ని నడుపుతున్న నితీష్ అక్కడికక్కడే మృతిచెందాడు. వాహనంపై వెళ్తున్న మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి సలాంగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సెమిస్టర్ -2,4 పరీక్ష ఫీజును మే 5లోగా చెల్లించాలి

**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో డిగ్రీలో అడ్మిషన్ తీసుకున్న రెగ్యూలర్ 1,2,3వ సంవత్సరం విద్యార్థులు సెమిస్టర్ -2, సెమిస్టర్ -4 పరీక్షలకు సంబంధించిన ఫీజును వచ్చే నెల మే 5వ తేదీలోగా చెల్లించాలని కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్ ఆన్‌లైన్, ఏపీ ఆన్‌లైన్, డెబిట్ కార్డు/క్రెడిట్ కార్డుల ద్వారా ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా సైన్ విద్యార్థులు అదనంగా ప్రాక్టిక్ ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు. విద్యార్థులు గమనించి గడువులోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ఇరత వివరాలకు సెల్ నెంబర్ 9866398678ను సంప్రదించాలని సూచించారు.

## కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బూరుగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరమును సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. వైద్య శిబిరంను ప్రతీ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య శిబిరంపై గ్రామాల్లో మరింత అవగాహన కల్పించేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శిల్లా మోహన్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## గోండు రాజుల ఖిల్లాను సందర్శించిన ఎంపీ సోయం బాపురావు

**సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :**



సిర్పూర్(టి) మండలంలోని పురాతన గోండు రాజుల ఖిల్లాను శుక్రవారం రోజున ఎంపీ సోయం బాపురావు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ఖిల్లాను అభివృద్ధికి తోడ్పడతానని అక్రమణానికి గురి కాకుండా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి హరీష్‌రావు, సాయి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# టీజేజీఎస్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి పూసం సచిన్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




మే 5,6 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పూసం సచిన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల రక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కై టీఏజీఎస్ పోరాడుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడవుల ప్రవేటీకరణ పేరుతో ఆదివాసులను వారి హక్కులను అణిచివేస్తూ హక్కులకై పోరాడిన ఆదివాసీలను దేశ ద్రోహులుగా జైళ్లలో వేస్తుందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని 4 ఏండ్లు నుంచి చెబుతున్న ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులతో దాడులు చేయిస్తూ వారిని భూముల నుంచి వెళ్లగొడుతుందన్నారు. ఈమహాసభలకు జాతీయ నేతలు బృందా కరత్, మిడియం బాబురావు వివిధ రాష్ట్రలా, జిల్లాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు లంకా రాఘవులు, నేతలు మడావి లక్ష్మణ్, కుంర రాము, కుంర అయ్యు, రాజు పటేల్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తడం లేదు

**-మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్**

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త:



వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకుంటున్న ప్రత్యేక చర్యల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తడం లేదని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. పురపాలక కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ అత్యవసర సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పురపాలన పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, కార్మికులు, లైన్‌మెన్లు, బిల్ కలెక్టర్‌ల వేతనాలకు సంబంధించిన ఏజెండాను సమావేశంలో ప్రవేశపెట్టగా, మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపడంతో సమావేశం ముగిసింది. మున్సిపల్ కమీషనర్ శైలజ, వైస్ చైర్మన్ బహీర్ రంజాని, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు, లైన్‌మెన్లు, బిల్ కలెక్టర్ల వేతనాల మంజూరు విషయమై సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పారిశుధ్య కార్మికులకు ఏకంగా మూడు సార్లు వేతనం పెరిగిందని గుర్తు చేశారు. తాజాగా చేపట్టిన మరమ్మతుల కారణంగా ప్రస్తుతం తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని వివరించారు.

# ఆదిలాబాద్ నుంచి మరిన్ని రైల్వే సర్వీసులు పెంచాలి

ఆదిలాబాద్‌టౌన్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణానికి విచ్చేసిన రైల్వే అధికారి అరుణ్ జైన్‌ని బీజేపీ జిల్లా అధ్యక్షుల పాయల్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పట్టణంలో రైల్వేకు సంబంధించిన పలు సమస్యల మీద వారితో చర్చించారు. ఆదిలాబాద్ నుంచి దేశంలోని ముఖ్య నగరాలకు వాణిజ్య ప్రాంతాలకు నేరుగా రైల్వే సర్వీస్‌లను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌కు కేటాయించిన రైల్వే పిట్‌లైన్ పనులను ప్రారంభించాలని కోరారు. దీనికి అరుణ్ జైన్ సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అధికారులను కలిసిన వారిలో జిల్లా నాయకులు ముకుంద్‌రావు, విఠల్, అజయ్, సిద్దు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల ధర్నా

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఇంద్రవెల్లి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు హితేష్, ప్రవీణ్‌లు మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, పనికి తగ్గిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో



నాందేశ్, సాయికృష్ణ, రమేశ్, పుష్పాలత, శ్వేతా, అనిత, పూర్ణ పాల్గొన్నారు.

# ముగింపు సభ పోస్టర్ ఆవిష్కరణ

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మూడు కోట్ల మంది తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీల రాజ్యస్థాపనకై విశారదన్ మహారాజ్ చేస్తున్న టువంటి పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో ఈనెల 30న సాయంత్రం గంటలకు జరుగుతుందని డీఎస్పీ మండల కన్వీనర్ దేవేందర్ మహారాజ్ అన్నారు. శుక్రవారం ముగింపు సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్, సభ్యులు గంగన్న



మహారాజ్, సతీష్ మహారాజ్, శంకర్, సుద్దాల లక్ష్మణ్, శేందర్, రిజ్వాన్, కార్తీక్, రవీందర్, నరేందర్, కార్తిక్, అశోక్ పాల్గొన్నారు.

# ఆదివాసీల వ్యవసాయ భూములకు కరెంట్ సౌకర్యం కల్పించాలి

**- జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట టీఏజీఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జున్నపాని కొలాం ఆదివాసీలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు కరెంట్ సౌకర్యం కల్పించాలని శుక్రవారం టీఏజీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా టీఏజీఎస్ రాష్ట్ర నాయకులు లంకా రాఘవులు మాట్లాడారు. జున్నపాని కొలం ఆదివాసీలు 10 సంవత్సరాల నుంచి వ్యవసాయ భూములకు కరెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ కుంర రాజు, గ్రామస్తులు రాము, మడావి




కన్నీరాహ్, కొడప జలపాత్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మహిళ జిల్లా నాయకురాలు సుమన్‌భాయ్ తండ్రి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుమన్‌భాయ్‌ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు నడిగే రాజ్‌కుమార్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, రాహుల్ నజీర్ పాల్గొన్నారు.

# నివాళులర్పించిన అజ్మీర శ్యాంనాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని శ్యామ్‌నాయక్‌తండా గ్రామానికి చెందిన జాదవ్ పారుబాయి తెరివి (పెద్దకర్మ) కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# వీఓఏల సమ్మెకు బీఎస్పీ నాయకుల మద్దతు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వీఓఏలు చేస్తున్న నిరవదిక సమ్మెకు శుక్రవారం బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. మీ న్యాయమైన డిమాండ్‌లను నెరవేరేంత వరకు బీఎస్పీ తోడు ఉంటుందని భరోసా కల్పించారు. ఈసందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి మేస్రం జంగుబాపు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఆత్మగౌరవ సమ్మేళనంపై ఉన్న ప్రేమ వీఓఏల మీద లేదని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కామ్రే పోశెట్టి, నేరడిగొండ మండల నాయకుడు మిశ్రమ వినోద్ పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్‌వాడీ యానివర్సిరీ డే

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అంగన్ వాడీ ఆధ్వర్యంలో యానివర్సిరీ డేను శుక్రవారం అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పిల్లలకు మార్చి నుంచి ఏప్రిల్ వరకు పిల్లల అభివృద్ధి నివేదిక ప్రోగ్రెస్ కార్డ్స్ లాగా అసైన్మెంట్ కార్డు ఇచ్చారు. ఐదు అంగన్‌వాడీ సెంటర్లలో ఒకే దగ్గర కలిసి ప్రోగ్రాం జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దుమల దేవన్న ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు స్వప్న, పోచక్క, సంగీత, పద్మావతి, సుచరిత, ఆయాలు పాల్గొన్నారు.

# అకాల వర్షం... రైతన్నకు నష్టం

**అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం ఏర్పడింది. అకస్మాత్తుగా వస్తున్న ఈదురుగాలులు, వర్షాలతో రైతులు అనేక ఇబ్బందులుకు గురువుతున్నారు. చేతికొచ్చిన వరిపంట కళ్లముందే తడిసి ముద్దవుతుండడంతో రైతన్న కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. ఇప్పటికే కొందరు రైతులు పంట కోసి ఆరబెడుతుండగా, మరికొన్ని చోట్ల పంట చేతికొచ్చే సమయంలో నేల పాలవుతుంది. ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటి పాలవుతుండడంతో ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.**

హాజీపూర్, ప్రభాతవార్త

యాసంగి సీజన్లో రైతులు సాగు చేసుకున్న వరి పంటలు ఆకాల వర్షం ఆపార నష్టాన్ని మిగిల్చింది. చేతికొచ్చిన దశలో వరుణ దేవుడు కన్నెర్ర చేయడంతో వరి పంట నేలపాలైంది. హాజీపూర్ మండలంలో శుక్రవారం తెల్లవారు జామున ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో వందల ఎకరాల వరిపంటకు నష్టం సంభవించింది. కోతలు కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరి ధాన్యం సైతం వానకు తడిసిపోయింది. హాజీపూర్ దొనబండ, పెద్దంపేట, కొండాపూర్, బుద్దిపల్లి, టిక్కనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అరబెట్టుకున్న ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. వారం రోజుల క్రితం ఎమ్మెల్యే దివాకర్ రావు కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికి ధాన్యం కాంట (తూకం) చేయకపోవడంతో చాలా మంది రైతులు కేంద్రం సమాపంలోనే ధాన్యం ఆరబెట్టుకున్నారు. కాగా తెల్లవారు జామున కురిసిన వర్షానికి చాలా మంది రైతుల ధాన్యంలో నీరు నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అట్టహాసంగా కేంద్రాలు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకొచ్చి 20రోజులు గడిచినా ఇప్పటి వరకు పలు కొనుగోలు కేంద్రాలలో తూకం వేయడం ప్రారంభం కాలేదు. సీజన్ ప్రారంభానికి నెల ముందే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో





కేంద్రాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉండగా సెంటర్లు ప్రారంభించి 20రోజులు గడిచినా మిల్లులు అలాట్ కాలేదు అని కొనుగోలు కేంద్రాల నిర్వాకులు తెలపడంతో కాంట ప్రారంభించలేదు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు జరపాలని రైతులు కోరుతున్నారు.

## గల్ఫ్ కార్మికులను ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది

జన్నారం, ప్రభాతవార్త



గల్ఫ్ కార్మికులను ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని గల్ఫ్ జేఏసి నాయకులు అనానగ్రు. విధి నిర్వహణలో చనిపోయి, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 28న నిర్వహించే 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవంలో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలో గల్ఫ్ జేఏసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గల్ఫ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణకు చెందిన కార్మికులు గల్ఫ్ దేశాలలో సంవత్సరానికి 200కు పైగా చనిపోతున్నారని మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా (మృతధన సహాయం) ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ మోసం చేశాడని అన్నారు. గల్ఫ్ కార్మికుల త్యాగాల త్యాగం మనం వెలకట్టగలమా అని ఈ దేశం కోసం డ్యూటిలో భాగంగా ఎడారిలో దిక్కులేని వారిగా చనిపోయిన మన గల్ఫ్ ప్రవాసీ కార్మికులను "గల్ఫ్ అమరులు" అని పిలుచుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జేఏసి చైర్మన్ గుగ్గిళ్ల రవి గౌడ్, తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ జేఏసి అధ్యక్షులు రవి గౌడ్, నాయకులు పన్నీరు నరేంద్ర, టిజిడబ్ల్యూడబ్ల్యూసి అధ్యక్షులు కల్లెడ భూమన్న, చిలుముల రమేష్, అమరగొండ తిరుపతి, హస్సన్, మగ్గిడి తిరుపతి, పలాజి శ్రీనివాస్, మల్లికార్జున్, వంకాయల కార్తీక్, బుతుక్కూరి కాంత, సాయిండ్ల రాజిరెడ్డి, నవీన్ కట్ట, సాజిద్, అంజి గంగాధర, భైరి కార్తిక్, గోపాల్ సేపూరి, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అధికారికి ఘనంగా సత్కారం

మందమర్రి, ప్రభాతవార్త



శుక్రవారం మందమర్రి ఏరియాలో ఎల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి ఏరియా రక్షణ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన బండారి ఓదేలును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ పిఅండ్‌పి(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్ రెడ్డి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. మోహన్ రెడ్డి, పాల్గొని ఓదేలును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1981వ సంవత్సరంలో సింగరేణి జే,ఎం.ఈ.టిగా పదవీ బాధ్యతలు చేపట్టి అధికారుల ఉద్యోగుల మన్ననలను పొందుతూ రక్షణ అధికారి స్థాయికి ఎదిగారని ఇప్పుడు సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జియం. జాన్ ఆనంద్, మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, జియం కార్యాల ఉన్నత అధికారులు ఉద్యోగలు పాల్గొన్నారు.

## వెండి మకర తోరణం బహుకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని జవహార్ నగర్‌లోని శ్రీశ్రీ జయదుర్గా దేవి అమ్మ వారి ఆలయంలోని అమ్మ వారికి కాంట్రాక్టర్, సామాజిక వేత్త అంబటి అర్చన సంతోష్ రావు దంపతులు వెండి మకర తోరణంను బహుకరించారు.

## మందమర్రి ఏరియాలో ఓసిపిలను సందర్శించిన డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ అధికారి

మందమర్రి, ప్రభాతవార్త





శుక్రవారం డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మందమర్రి ఏరియాలోని ఆర్‌కె.ఓసిపి, కెకె.ఓసిపిలను అధికారులతో సందర్శించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ సూత్రాలను పాటిస్తూ వేగవంతం చేయాలని అలాగే రానున్న వర్షాకాలంలో క్వారీలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి, ఎస్‌వోటు జియం. రాజేశ్వర్ రెడ్డి, కెకె.ఓసిపి ప్రాజెక్టు అధికారి రమేష్, ఆర్‌కె ఓసిపి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీవోఏలు బిక్షాటనతో నిరసన

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండల కేంద్రంలోని ఐకేపీ వీవోఏలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 10వ రోజు శుక్రవారం లోకేశ్వరం మండలంలో బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం అధ్యక్షులు రమణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తమకు చాలీ చాలని వేతనాలు ఇస్తుండడంతో మా కుటుంబాల పోషణ భారమవుతుందని, చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలన్నారు. అలాగే ప్రమాద భీమా అందించాలని, తమకు సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు సంగీత, రాజ్‌కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, సుమలత, నాగమణి, సంధ్య, శ్రీను, శైలజ, మండల వీవోఏలు పాల్గొన్నారు.

## సరస్వతి నగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని సరస్వతి నగర్‌లో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ రామ్‌చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటుచేస్తుందని వెల్లడించారు. ప్రతీ ఒక్కరూ సమగ్ర కంటి పరీక్షలను చేసుకోవాలని సూచించారు. పరీక్షలు చేసుకున్న రోగులకు మందులతోపాటు ఉచితంగా అద్దాలను సైతం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆయేషా, డిఈవో సాయినాథ్, ఏఎన్ఎం స్పందన, ఆప్తాలమిస్ట్ రాజ్యం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రె పిల్లల పంపిణీపై అవగాహన

సారంగాపూర్, ప్రభాతవార్త :

రెండవ విడత గొర్రెల పంపిణీపై శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ రైతు వేదికలో సారంగాపూర్ మండల పశువైద్యాధికారి షేక్ ముక్తార్ ఆధ్వరయంలో అధికారులకు, రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన గొల్ల కురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ చేయడం జరుగుతంఉదని, అర్హులైన లబ్ధిదారులు ప్రతీ ఒక్కరూ డీడీలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే గొర్రెల పంపిణీ ఉంటుందన్నారు. గొర్రెల యూనిట్‌కు లబ్ధిదారులు 43750 రూపాయలు కలెక్టర్ అకౌంట్‌లో జమచేయాలని, లబ్ధిదారునికి సంబంధించిన కుల ధృవీకరణపత్రం, బ్యాంక్ అకౌంట్,నామిని డిటేయిల్స్, ఆధార్‌కార్డు జిరాక్సు ప్రతులను జత చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అడెల్లి చైర్మెన్ అయిటి చందు, ఎంపిడివో సరోజ, తహసిల్దార్ సంతోష్‌రెడ్డి, ఏవో రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ చాట్ల లక్ష్మి రమేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గొల్లకురుమలు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామంలో కంటివెలుగు శిబిరం

జన్నారం, ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాల్లో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని సింగరాయిపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ జనని భీమయ్య ఎంపీటీసీ అడయి లలిత హనుమంతరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా వుండాలని ముఖ్యమంత్రి కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చూట్టారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జుబేర్, ఇఓ రజిత, హెల్త్ సూపర్‌వైజర్లు పోసాని, కొల్లూరి కమలాకర్, దేవమ్మ, ఆశవర్కర్లు తిరుమల, సుజాత, కవిత, వరలక్ష్మి, అంగన్వాడి టీచర్లు రాజవ్వ, లక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే నిజమైన శ్రీరామరాజ్యం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

*జైనథ్, ప్రభాతవార్త:*

అన్ని కులమతాలను గౌరవిస్తూ శాంతి ప్రశాంతతను నెలకొల్పుతూ ముందుకు సాగినప్పుడే శ్రీరామరాజ్య మవుతుందని, నేడు కొంత మంది కుల రాజకీయం మత రాజకీయం చేస్తూ శాంతి, ప్రశాంతకు భంగం వాటిలే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి పార్టీలను ప్రజలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శుక్రవారం జైనథ్ మండలంలోని గూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జోగు



రామన్న మాట్లాడుతూ గ్రామస్తులు అందించిన విరాళంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 20లక్షల రూపాయలతో వెంకటేశ్వర ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జైనథ్ మండలంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ ప్రజానీకం భక్తి మార్గంలో నడిచేలా పలు మహోన్నతమైన దైవ కార్యాలను చేపట్టడమే కాకుండా 1000 కోట్లతో యాదాద్రి ఆలయ నిర్మాణాన్ని చేపట్టుకొని నేడు కొండగట్టు ఆలయానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రైతు సమ్వయ సమితి అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపీటీసీ రమా రమేశ్, సర్పంచ్ ప్రభాకర్, గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తయాదవ్; మార్కెట్ వైస్ చైర్మన్ వేణుయాదవ్, భోజన్న, కందూరి ఊశన్న పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం

**- సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

ఆదిలాబాద్ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పూర్తి చర్యలు తీసుకుంటామని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. శుక్రవారం రైల్వే స్టేషన్‌లో సిబ్బంది కోసం నిర్మించిన టైప్ టూ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కల్పించిన వసతులను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం రైల్వే పిట్ లైన్ పనులను పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను అధికారులు జీఎంకు వివరించారు. జీఎంతో పాటు డీఆర్ఎం నితి సర్కార్‌తో పాటు రైల్వే సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ ప్రహారికి అనుకొని పార్కింగ్ చేసేలా అవకాశం కల్పించాలని కోరుతూ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందించారు. సమస్యలపై స్పందించిన తన వంతుగా సహకారం ఉంటుందని భరోసా చ్చారు. ఈసందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడారు. అమృత్ భారత్ పథకంలో ఆదిలాబాద్ స్టేషన్ ఎంపికైంద న్నారు. ఈ పథకంలో స్టేషన్‌లో మరింత సౌకర్యాలు కల్పి స్తామన్నారు. రైల్వే పిట్‌లైన్ పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. రైళ్ల పొడగింపు అంశం తమ దృష్టిలో ఉందని,



సాధ్య మైన రైళ్లను అందుబాటులోకి తీసుకు వస్తామ న్నారు. గతంలో పర్యటించిన సందర్భంగా గుర్తించిన సమస్యలను ఇక్కడి అధికారులు పూర్తి చేశార న్నారు. ఆదిలాబాద్ వాసులకు మరింత సౌకర్యాలు స్టేషన్‌లో కల్పించేలా కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు
# అధిరోహించేలా కృషిచేయాలి

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :**కాగజ్‌నగర్ డీఆర్‌సిలో నిర్వహిస్తున్న పాలిసెట్ శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా, జీవిత లక్ష్యాలను చేరుకునేలా కృషిచేయాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాలో సమయం వృద్ధా చేయకూదని సూచించారు. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకమని, అందువల్ల సమయం వధ్ధా చేయకుండా ప్రతీ నిమిషం మీ లక్ష్యాన్ని చేరుకునేలా కృషిచేయాలని అన్నారు. పాలిసెట్‌లో మంచి ర్యాంకు సాధించి మంచి పాల్‌టెక్నిక్‌లో, మంచి కోర్సులో సీటు సాధించేలా ఈ శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. వేసవి సెలవులలో కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులు తమ అమూలస్యమైన సమయాన్ని కేటాయించి శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని జిల్లా విద్యాశాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర కోఆర్డినేటర్, మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, కోఆర్డినేటర్, జిల్లా సైన్‌స అధికారి కటుకం మధూకర్, విషయ నిపుణులు మత్తుల శాంతి కుమార్, దుర్గం మోహన్, యం.డి సాబీర్, మామిడాల శ్రీశైలం, మామిడాల తిరుతయ్య, పీవీ కిషన్‌రావు, యం. రాజకమలాకర్‌రెడ్డి, సూత్రాల వేణు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పాసుల జారీలో స్లాబ్ ఎత్తివేత

**- ఆర్టీసీ సీజన్ టికెట్ ప్రయాణీకులకు శుభవార్త**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆర్టీసీ ప్రయాణీకులకు ఆర్టీసీ బస్‌పాసుల జారీలో స్లాబ్ ఎత్తివేస్తున్నట్లు డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవారీ సీజన్ టికెట్ కొని 20 రోజుల చార్జి చెల్లించి 30 రోజులు ప్రయాణించే అవకావశం ఆర్టీసీ కల్పించిందని అన్నారు. ఆర్టీసీ సీజన్ టికెట్ కొని మళ్లీ కండక్టర్ వద్ద టోల్‌ప్లాజా టికెట్ 10 రూపాయలు పెట్టి కొనే వారని, దీని వల్ల ప్రయాణీకులకు చాలా ఇబ్బందులు పడేవారని , ముందు నెలవారీ టికెట్ తీసుకుని మళ్లీ బస్సులో టికెట్ తీసుకోవాలా అని కొందరు సీజన్ టికెట్‌లు తీసుకోవడమే మానేశారు. నేటి నుంచి దీనిలో మార్పులు చేశామని, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టోల్‌ప్లాజాతో కూడిన టికెట్‌లు జారీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నెలవారి పాసుల వివరాలు నిర్మల్-భైంసాకు 2550, నిర్మల్-ఆర్మూర్ 2950, నిర్మల్-నిజామాబాద్ 4550, నిర్మల్-ఆదిలాబాద్‌కు 4950, నిర్మల్-గుడిహత్నూర్‌కు 4150, నిర్మల్-ఇచ్చోడ 3350, నిర్మల్-నేరడిగొండ 2550 ప్రస్తుతం అమలులో ఉన్నాయన్నారు. స్లాబ్ విధానాన్ని ఎత్తివేసి కిలోమీటర్ల ఆధారంగానే పాసులు జారీచేస్తున్నారు. నెలవారీ బస్‌పాస్‌లు ఉపయోగంచే వారికి చాలా ఉపయోగం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇంతకుముందు కిలోమీటర్ల పద్దతిలో పాసులు ఇచ్చేవారని, ఇప్పుడు 20 రోజుల బస్‌చార్జి ఎంత ఉంటే అంతేచార్జి వసూలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆయా సంస్థల్లో పనిచేసేవారు ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారస్థులు, ఉద్యోగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.





## మక్కల కొనుగోలు కేంద్రాల
# ఏర్పాటుపై రైతుల హర్షం

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి సన్మానం**

*ముథోల్, ప్రభాతవార్త :*



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తీసుకెళ్లడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ప్రజాప్రతినిధులు, రైతులు మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషిచేసిన ముథోల్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యేనని పేర్కొన్నారు. అకాల వర్షాలకు దళారులు రైతుల నుంచి మక్కలు క్వింటాల్‌కు రూ.1400లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడంతో పాటు క్వింటాల్‌కు మద్దతు ధర 1962 రూపాయలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు అండగా ఉంటూ పండించిన పంటలు కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ సందరి చిన్న గంగాధర్, మాజీ ఎంపిపఇ బాబురావు, కుభీర్ సర్పంచ్ విజయ్, మాజీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ పీఎసిఎస్ వైస్ చైర్మెన్ ప్యాట్ల రమేష్, బీసీ సంఘం అధ్యక్షుడు బాలోళ్ల బాబు, చైతన్య గణేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధిని విద్యా సంస్థల యందు
# ఘనంగా జాబ్ మేళా

*మంచిర్యాల, ప్రభాతవార్త*



వివేకవర్ధిని డిగ్రీ, పిజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవెలప్‌మెంట్ ఆధ్వర్యంలో యూ-లెర్న్ కంపెనీ హైదరాబాద్ వారు డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేల 127 మంది విద్యార్థులు పాల్గొనగా మొదటి రౌండ్‌లో నిర్వహించిన రాత పరీక్షలో 42 మంది విద్యార్థులు అర్హత సాధించగా, రెండవ రౌండ్‌లో నిర్వహించిన మౌఖిక పరీక్షలో 18 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసిన విద్యార్థులకు కంపెనీ వారు ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. యూ-లెర్న్ కంపెనీ హైదరాబాద్ వారి హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ మానస్ శర్మ ఈ జాబ్ మేళలో పాల్గొన్నారు. కళాశాల పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి, టాస్క్ ప్రోగ్రాము అధికారి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్‌ను జిల్లా ఎస్పి సురేష్‌కుబార్ కలిశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టులో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని పోస్‌స్టేషన్‌లలో జరిగే కేసులు, పలు విషయాలపై చర్చించారు.